జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 24 | డిసెంబర్ | 2025 ♦ పేజీలు : 4




## ఏఐసీసీ ఇంచార్జ్ సెక్రెటరీ విశ్వనాథం ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** మంగళవారం ఎ.ఐ.సి.సి ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథం ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.తుమ్మల యుగంధర్, ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వారు తెలుసుకొని మంత్రి ని ప్రశంసించారు. పాల్గొన్న ముఖ్య నాయకులు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగడ్ల దీపక్ చౌదరి, ఎండి ముస్తఫా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

# ప్రపంచంతో పోటీ పడేలా...
# సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం ..

- గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు
- ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి
- సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని ప్రారంభించి, జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం

**సత్తుపల్లి డిసెంబర్23(ప్రజాజ్యోతి):** ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని

మిగతా 2 లో...

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ఠ చర్యలు..

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు..



- 13 వేల 500 కోట్లతో 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ..
- సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం..

**తల్లాడ, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** రైతులకు, ప్రజలకు పారిశ్రామికవేత్తలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తల్లాడ మండలం

మిగతా 2 లో...

## ముక్కోటికి పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీలు చేపట్టాలి
- జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా పంచాయితీ ఎన్నికలలో మరియు వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను


మిగతా 2 లో...

## జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి రామారావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని పాఠశాల విద్యార్థుల కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు డా.డి.రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ సహాయ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ సంక్షేమ,సామాజిక సంక్షేమ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మదర్సాలు మరియు ఇతర విద్యాసంస్థల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చూపు లోపాలు, దృష్టి సంబంధిత సమస్యలను తొలిదశలోనే గుర్తించి, అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ కంటి పరీక్షల కార్యక్రమం

మిగతా 2 లో...



# ముక్కోటికి పటిష్టమైన చర్యలు చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి...)

గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.సంవత్సరం చివరలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ,మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి భాదితులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు,కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.ఈ నెల 29,30 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న తెప్పోత్సవం,ముక్కోటి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల సమన్వయంతో పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు.వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు,రూట్ మ్యాప్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.షీ టీమ్స్,భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ సీఐ రాము,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

అమలు చేయబడుతుందని పేర్కొన్నారు. కంటి పరీక్షలను పారా వైద్య కంటి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, పిల్లల ఆరోగ్య పరీక్షల బృందాలు సహకరించనున్నాయి. ప్రతి బృందానికి ఇద్దరు ఆశా కార్యకర్తలు సహాయంగా వ్యవహరించనున్నారు. రోజుకు సగటున రెండువందల యాభై నుంచి మూడు వందల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.బృందాల రాకపోకల కోసం వాహన సౌకర్యం కూడా కల్పించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఈ నెల ఇరవై రెండవ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమవుతుందని, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది,విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.కంటి పరీక్షల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించి నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తెలియజేసింది. మరియు డాక్టర్ డి.రాములు నాయక్, హెచ్.ఓ.డి. ఆప్తమాలజీ మరియు డాక్టర్ వేణు మాధవరావు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం ..





(మొదటి పేజీ తరువాయి...)

నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషిచేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. గ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్ , ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్&ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు. అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం జివిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, సింగరేణి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు..

(మొదటి పేజీ తరువాయి...)

పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల్లో 10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ లతో కలిసి పినపాక గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సబ్ స్టేషన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అందించిన ప్రతిపాదన మేరకు తల్లాడ మండలం పినపాక, అన్నారు గూడెం, కల్లూరు మండలం లింగాల మూడు గ్రామాల్లో సబ్ స్టేషన్ లు మంజూరు చేసుకుని వాటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని తెలిపారు. తల్లాడ, కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని, దీని ఫలితంగా ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో తాము గెలుపొందామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రతిపక్షం తరఫున తాను ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, ఒక రోజు కూడా సభకు గైర్హాజరు కాలేదని, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం పాటించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో ధ్వంసమైనప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు 13 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12 వేల 500 కోట్ల రూపాయలు రైతుల తరపున విద్యుత్ శాఖకు చెల్లిస్తూ 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నా మని, నిరుపేదలకు రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిని గమనించిన ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ★ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గృహ అవసరాల కోసం 200 యూనిట్లు, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం 24 గంటలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రావద్దని 33/11 కేవీ సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**కల్లూరు డిసెంబర్ 23 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే కల్పించేలా అధికారులు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధికారులను కోరారు. కల్లూరు మున్సిపాలిటీ కార్మికుల సమస్యల గురించి ఏర్పాటుచేసిన సమావేశం ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత శాలరీ రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సమయంలో విధులేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె నోటీసును



ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీస్ పై స్పందించి రెండు నెలల జీతాలను విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న ఐదు నెలల శాలరీ నీ కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తే తాము సంతోషిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. శాలరీతోపాటు పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కూడా వెంటనే కల్పించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించేందుకు జరిగే పోరాటంలో కార్మికులు కలిసి రావాలన్నారు. ఏఐటియుసి నాయకత్వం ఇచ్చిన పిలుపులో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా , వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్ ,అంజలి , కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు యేసు ప్రార్థన మందిరంలో వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**కారేపల్లి,డిసెంబర్ 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని మాదారంలో గల ప్రభు యేసు ప్రార్థన మందిరంలో మంగళవారం క్రైస్తవ పేద వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. హైదరాబాదుకు చెందిన రాజు పుత్ర–అరుణ దంపతుల వితరణగా క్రైస్తవుల పవిత్ర పండుగ అయిన క్రిస్టమస్ ను పురస్కరించుకొని చర్చి పాస్టర్ తన్నీరు పురుషోత్తం చౌదరి చేతుల మీదుగా పలువురు పేద వితంతువులకు ఈ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫాస్టర్ పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ పేదలకు సహాయం,సే వా చేయడం వల్ల ఆధ్యాత్మిక వృద్ధి చెందుతారన్నారు. క్రీస్తు బోధనలతో పాటు ఆయన చూపించిన ప్రేమ,దయ, ఐకమత్యం శ్యామల సందేశాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీసిసి రాష్ట్ర నాయకులు తన్నీరు మధుసూదన్ రావు,క్రైస్తవ భక్తులు కరుణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్యా తండ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



**కారేపల్లి, డిసెంబర్ 23,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనే వెంకటియా గ్రామపంచాయతీకి చెందిన భూక్య వెంకోజీ (62) ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామపంచాయతీకి సంబంధించి ఉపాధి హామీ పనులు నిర్వర్తిస్తూ ప్రజల మనలను పొందుతూ ఉన్నారు. ఇటీవల కొంత అనారోగ్యం గురైన వెంకోజీ గ్రామంలోనే తన నివాసంలో మృతి చెందాడు. మృతుడుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కాగా ఎంకోజి మృతి వార్త తెలుసుకున్న మండల ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది భౌతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

## కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

- స్ఫూర్తి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది




**కల్లూరు డిసెంబర్ 23 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న 100 మంది కార్మికులకు మంగళవారం మున్సిపాలిటీ ఆవరణంలో దుప్పట్లు పంపిణీ చేయబడ్డాయి. పట్టణ పరిసరాల శుభ్రత, అభివృద్ధి కార్యాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఈ కార్యక్రమం మరో మైలురాయిగా నిలిచింది అని మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. మా మున్సిపాలిటీ కార్మికులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరం ఫౌండేషన్ సేవలు అద్భుతంగా ఉన్నాయి అంటూ కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు ప్రతినిధి వరకా రామారావు మాట్లాడుతూ, ఫౌండేషన్ చేపట్టిన సేవల గురించి వివరించారు. మండల పరిధిలో ఇప్పటివరకు 35 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుంది. నిరుపేద స్థితిలో ఉన్న విద్యార్థులకు ఉన్నత చదువులకు విద్యార్థులకు చేయూత అందిస్తూ, వారు సమాజంలో ఉన్నత స్థాయికి అధిరోహించుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజ సేవలో మా ఫౌండేషన్ నిబద్ధత చూపిస్తున్నాం అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ కార్మికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు, సమాజ సేవలో మమ్మల్ని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేసినందుకు స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాల తో మా కర్తవ్యానికి మరింత స్ఫూర్తినిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్, ఆఫీస్ సిబ్బంది, మున్సిపాలిటీ కార్మికులు, ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు .

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)**జిల్లా స్థాయి క్రీడా పోటీలలో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 19, 20 వ తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల (డిఎల్ఐపిఎస్జిఎం – 25 ) లలో మిస్ట్ పాలిటెక్నిక్ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,పథకాలు సాధించిన విద్యార్థుల వివరాలు 100 మీటర్లు రన్నింగ్ విభాగంలో ఎం. ధనుష్ గోపి (డిప్లమా ద్వితీయ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్) మొదటి స్థానాన్ని పొందారు.200మీటర్ల రన్నింగ్ విభాగంలో యు. ధనుష్‌గోపి (డిప్లమా ద్వితీయ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్ ) తృతీయ స్థానాన్ని పొందారు.4.400 మీటర్లు రిలే విభాగంలో యు. ధనుష్ గోపి (డిప్లమా ద్వితీయ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్), ఎం నాగకృష్ణ (డిప్లమా ద్వితీయ సంవత్సరం సిఎస్సి బ్రాంచ్), ఎస్.కె దస్తగిరి (డిప్లమా ద్వితీయ సంవత్సరం సిఎస్సి బ్రాంచ్) వీరు ముగ్గురు ద్వితీయ స్థానాన్ని పొందారు.అదే 4.400 మీటర్లు రిలే విభాగంలో కే.కార్తీక్ (డిప్లమో తృతీయ సంవత్సరం సిఎస్సి బ్రాంచ్) తృతీయ స్థానాన్ని పొందారు.చెస్ విభాగము నుండి టి. మోహన వంశీ (డిప్లమా ద్వితీయ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్) ద్వితీయ స్థానాన్ని పొందారు.ఈ క్రీడాపోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి పథకాలను సాధించిన విద్యార్థులన, కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని. సాంబశివరావు , ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు , క్రీడా విభాగం ఇన్చార్జి వి. మణికంఠ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకుల, బోధనేతర సిబ్బంది అభినందించారు.




## కొప్పుల వసంత అను నేను!

- ప్రమాణస్వీకారం రోజునే సమస్యలుపై స్పందించిన కల్లూరుగూడెం సర్పంచ్



**వేంసూరు డిసెంబర్ 23 ప్రజాజ్యోతి** కల్లూరి గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొప్పుల వసంత లక్ష్మి సర్పంచ్ గా 150 ఓట్లు మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే కల్లూరు గూడెం గ్రామ సమస్యలు గురించి మాట్లాడిన సర్పంచ్ గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఆయకట్టు రైతులకు బేతుపల్లి వరద నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయి వరద నీళ్లు వచ్చే విధంగా రెండు చెరువులు పుష్కలంగా నీళ్లు నింపే విధంగా చర్య తీసుకుంటాను గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దిస్తాను అదేవిధంగా వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాను కల్లూరు గూడెం గ్రామంలో నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు కల్లూరు గూడెం గ్రామంలో ఎటువంటి సమస్య అయినా నా దృష్టికి వచ్చిన యెడల ఏ స్వలాభం లేకుండా పనిచేస్తానని హామీ ఇస్తున్నాను ఈ గెలుపులో కృషిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలు బండి శ్రీనివాస రెడ్డి ఎర్రసాని తాతారెడ్డి పుచ్చకాయల లక్ష్మారెడ్డి రామిరెడ్డి గొల్ల గోపి వెలిశాల రాధాకృష్ణ నాగచైరావ్ పిల్లి కృష్ణయ్య మల్లె కేశవులు బాబురావు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను పరిశీలన

- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జీ.లక్ష్మీబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహరావు



**మధిర ప్రజా జ్యోతి** వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర పరిధిలో ఉన్న ప్రభుత్వ పత్తి మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జి. లక్ష్మీబాయి , సంచాలకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, పి.రవికుమార్, అడిషనల్ డైరెక్టర్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ మరియు బండారు నరసింహరావు, చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్శనలో భాగముగా మధిర పరిధిలో మాటూరు క్రాస్ రోడ్డులో ఉన్న మంజీత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రము పరిశీలించి అక్కడ ఉన్నరైతు బట్టు నాగమల్లేశ్వరరావు ని రైతు దినోత్సవం సందర్భంగా శాలువ కప్పి సన్మానించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర మెయిన్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర కార్యదర్శి కె.చంద్రశేఖర్, మధిర సెంటర్ కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్ జి.అనిల్ కుమార్, మధిర మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కే.సాయి దీక్షిత్, ముదుపల్లి క్లస్టర్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలి

- **పారితోషకం లేని పనులు చేయించొద్దు**
- **సీఐటీయూ మండల కన్వీనర్, కో కన్వీనర్ మద్దాల ప్రభాకరరావు, దూదిగం బసవయ్య**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఆశ వర్కర్స్ సమస్యను పరిష్కరించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంగం ప్రశాంత్ గారికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడానికి ఆశ వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో ఆశ లకు లెప్రసీ సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశిస్తున్నారని దీనివల్ల ఆశ వర్కర్ల తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని ప్రతి సంవత్సరం లెప్రసి సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా ఆశలను ఇబ్బందులు గురి చేస్తూ డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందని ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గత మూడు సంవత్సరంలో లెప్రసీ సర్వే డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చిందని పోరాటం సందర్భంగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చారని ఇప్పుడు ఈ అంశాలకు భిన్నంగా మళ్ళీ సమస్యలు సృష్టించడం ఆశలను గందరగోళం చేయటం సమంజసం కాదన్నారు. పారితోషకం ఇవ్వకుండా వివిధ సర్వేల పేరుతో ఆశ వర్కర్స్ లను బండ సకిరి చేయించుకుంటూ వారిపై పని భారం పెంచుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు గతంలో పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే,పల్స్ పోలియో,ఎలక్షన్స్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు.నేటికీ ఆశలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించడం లేదు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఫిక్స్డ్ వేతనం నిర్ణయం చేయలేదు పని భారం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోష్కాలతో ఆశలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం 18 వేలు నిర్ణయించి ఆశలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉందన్నారు.దీనికి భిన్నంగా ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సిన డబ్బులు కూడా ఎగ్గోట్టాలని చూడడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీలు చేసిన ఆశలకు ఇంకా కొందరికి డబ్బులు చెల్లించ లేదన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి వర్కర్స్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి కోటమ్మ ఉషారాణి రోజా వెంకటేశ్వరి, రమాదేవి సుజాత వేల్పుల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుని పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

**కారేపల్లి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ డ్యూటీ లో మంగళవారం పనిచేస్తున్న బచ్చల దశరథ పై దాడి చేసిన అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కే హుస్సేన్, సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, ఎంపీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీతారాంపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒక అభ్యర్థికి బచ్చల దశరథ ఓటు వేయలేదని దానితోపాటు ఊరిలో ఎవ్వరు ఓటు వేయకపోవడానికి కారణం నీవేనని ఆరోపిస్తూ దశరథ పై దాడి చేయడం దుర్మార్గమని, గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామపంచాయతీ కార్మికులకు ఏమి సంబంధం లేదు. ఎన్నికల నిర్వహణలో పనిచేయడమే, వారికి ఇచ్చిన బాధ్యతను నెరవేర్చటమే గ్రామపంచాయతీ కార్మికుల విధి అని అన్నారు. అలాంటి వారిపై దాడి చేయడం పై అధికారులు వెంటనే స్పందించి సదరు వ్యక్తిపై చట్టపరికారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కొమరయ్య, యూనియన్ కోశాధికారి శ్రీను, పాలిక తిరపయ్య, ఉపేందర్, మోతిలాల్, మోహన్, దశరథ కుమార్, హేమ్చంద్,చుక్క, బి. రమేష్‌తోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## త్రివేణి విద్యార్థులకు సత్కారం తల్లిదండ్రులకు సన్మానం







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 2024-25 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈరోజు త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని గ్రహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాదు సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి,ప్రతి విద్యార్థి తనను తాను ఎల్లప్పుడూ తీర్చిదిద్దుకుంటూ ఇంట్రా మోటివేటర్గా ఎదగాలని అన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు గారి చేత 2025- 26 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ నిర్వహించడం జరిగింది. మనిషికి లేదా విద్యార్థికి తన మీద నమ్మకం ఉండాలని ఆత్మవిశ్వాసంతో పని చేస్తే విజయాన్ని సాధించవచ్చని, నమ్మకూడని విషయాల పట్ల లేదా అనవసరమైన విషయాల పట్ల విద్యార్థులు నమ్మకాన్ని కలిగి ఉంటే జీవితం లో ఏమి సాధించలేరని విద్యార్థులు ఎల్లప్పుడు తమను తాము ఉద్ధరించుకోవడం కోసం తమలో ఉన్న నైపుణ్యాలను శక్తిని గుర్తించుకుంటూ వాటిని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు అంతేకాకుండా రానున్నది పరీక్షల కాలం ఈ సమయంలో విద్యార్థులు ఆహారపు అలవాట్లు మరియు వ్యక్తిగత అలవాట్లను తమ యొక్క లక్ష్యానికి అనుగుణంగా మార్చుకుంటూ తమను తాను సరిదిద్దుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని, నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఎవరి మీద వాళ్ళకి నమ్మకం ఉంటే వాళ్ళు కచ్చితంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వంగిపురపు శ్రీనాథ చార్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఏ సి నటరాజ్,సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఖమ్మం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సరిత పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ చార్లెస్, సందీప్,మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి

- **జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, దీపక్ చౌదరి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని,భారతరత్న, బహుభాషా కోవిదులు స్వర్గీయ పి వి నరసింహారావు 21వ వర్ధంతి ఘనంగా నిర్వహించనైనది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి పార్లమెంట్ సభ్యులు, ఏ ఐ సి సి సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జి పి విశ్వనాథన్ హాజరై పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ కమిటీల విస్తృత స్థాయి సమావేశం లో పి విశ్వనాథన్ మాట్లాడుతూ పి వి నరసింహారావు ఒక గొప్ప ప్లానింగ్ ,ఆర్థిక,ప్రధానమంత్రి గా దేశ విదేశాలలో తెలుగు బిడ్డ ఒక గొప్ప నాయకుడని,మొనగాడుగా పేరుగాంచిన మహనీయుడని అదేవిధంగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచిన వ్యక్తి అని కొనియాడారు అనంతరం జిల్లా,నగర కాంగ్రెస్ కమిటీల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల మన్ననలు పొందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఇందులో మన రాజకీయ దురందురులు ప్రణాళికా బద్ధంగా నడిపించినారని, బి జె పి నరేంద్రమోడీ, బీ జె పి నేతలు కార్పొరేట్ వ్యాపారస్థులైన అంబానీ, అదానీలను అక్కున చేర్చుకొని మన భారతదేశ మరియు మన దేశ ప్రజలను కుదువబెట్టి నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని,మోదీ(బీ జె పి)ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, ఆనాటి నాథురాం గాడ్సే నాటి మహాత్మా గాంధీ ని చంపితే ఈనాడు ఈ బీ జె పి ప్రభుత్వం మహాత్మా గాంధీ లాంటి మహానుభావులను మర్చిపోవాలని జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్చటం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని, పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచి శ్రీమతి సోనియా గాంధీ ఆనాటి యు పి ఏ ప్రభుత్వం, ఆర్థికశాఖ మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మాగాంధీ రోజ్ గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని కొనియాడారు అదేవిధంగా తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులు,శాసనసభ సభ్యులు అహర్నిశలు కష్టపడుతూ గత రెండు సంవత్సరాల పాలనకు బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడటం చూసి మొన్న జరిగిన ఎన్నికలలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులను సర్పంచ్ లుగా ప్రజలచే ఎన్నుకోబడటం అందుకు నిదర్శనమని అన్నారు,అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మహ్మద్ జావేద్, శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్,శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధానకార్యదర్శి మద్దినేని స్వర్ణ కుమారి, కట్ల రంగారావు ,టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, నగర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, చామకూరి వెంకటనారాయణ కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ కాపా ఆదినారాయణ,పగడాల మంజుల,రంగా జనార్ధన్,మూడుముంతల గంగరాజు యాదవ్ ముళ్ళపూడి సీతారాములు,తాళ్లూరి హనుమంతరావు, శెట్టి రంగారావు,బెడద సత్యనారాయణ,కిలారి అనిల్ , ఏలూరి రవి కుమార్,లింగాల రవికుమార్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కళ్ళెం వెంకటరెడ్డి, బచ్చలకూరి నాగరాజు, భూక్యా సురేష్ నాయక్,ఫజల్,జహీర్,వాసిం,మహమూద్,ఫరీద్ ఖాద్రి, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

